నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
4 డిసెంబర్
2025

దివ్యాంగులు తమ అన్ని హక్కులను పొందాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్3(నినాదం): దివ్యాం గులు తమకు ఉన్న హక్కులన్నింటినీ పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధ వారం సాయంత్రం పట్టణంలోని టీఎన్జీవో భవ నంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కొరకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దివ్యాంగులకు ఉద్యో గాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలలో రిజర్వేషన్లను ఉపయోగించుకోవాల న్నారు. అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలన్నారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయితీ రుణాలు పొంది వ్యాపా రాలలో రాణించాలని వివరించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో దివ్యాంగులకు సౌకర్య వంతంగా ఉండేలా అన్ని వసతులు కల్పిం చామని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరిం చారు. జిల్లాలో ఇప్పటికే 10 భవిత కేంద్రాలను అత్యంత ఆధునీకంగా నిర్వహిస్తున్నామని, మున్ముందు మరిన్ని భవిత కేంద్రాలను

ఆధునీకరించడంతోపాటు, ఫిజియోథెరపిస్ట్ లను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులను అందిస్తున్నట్లు వివరించారు. దివ్యాంగుల హక్కుల గురించి అవగాహన కలిగేలా న్యాయ నిపుణులు, ఎన్జీవోలతో కలిసి ప్రత్యేక వర్క్ షాప్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాం గుల దినోత్సవం పురస్కరిం చుకొని, దివ్యాంగులకు ఇటీవలి నిర్వహించిన క్రీడ పోటీలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు దివ్యాంగులు కలెక్టర్, అధికారులను శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎల్ఎస్ఎ సెక్రెటరీ రాధిక, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, దివ్యాంగులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ నిబంధనల ప్రకారం నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎంతో పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ పెబ్బేరు మండలంలోని రంగాపూర్, సూగూరు, జనుంపల్లి, శాఖాపురం క్లస్టర్లను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా క్లస్టర్ల రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. నామినేషన్లను స్వీకరించే ప్రక్రియ పూర్తయిన వెంటనే, నిర్ణీత గడువులోగా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన 'హెల్ప్ డెస్క్' సేవలను నాణ్యతతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ కోరారు. పెబ్బేరు తహసీల్దార్ మురళి, క్లస్టర్ల రిటర్నింగ్ అధికారులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు

వసతిగృహ అధికారుల సమస్యలు పరిష్కరిస్తాం

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్

నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) : టీఎన్జీవో జిల్లా కార్యాలయం స్వర్గీయ బి.స్వామినాథం సమావేశ మందిరంలో వసతిగృహ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా ఫోరం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ హాజరై వసతి గృహ శాఖ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) సమన్వయంతో వసతిగృహ అధికారుల సమస్యలను పరిష్కరించుటకు ముందుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వసతి గృహ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్, మచ్చందర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, వసతిగృహ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింలు, సునీల్, రామప్ప, శ్రీనివాస్, నరేష్ టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, టీఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పద్మ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, డబ్ల్యూహెచ్ వో ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, శేఖర్, వసతి గృహ అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

మల్హార్ డిసెంబర్3 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల పరిధిలో ఉన్న రుద్రారం, యడ్లపల్లి, కొయ్యూర్, కొండంపేట్, వల్లంకుంట మరియు ధైచెర్ల పర్చేజ్ అండ్ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్థలికంగా పరిశీలించారు. ఈ సందర్శన కార్యక్రమంలో డీసీఎస్ఓ, కిరణ్ కుమార్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారి తదితర అధికారులు పాల్గొని పిపిసీలలో కొనసా గుతున్న కొనుగోలు కార్యకలాపాలను పరిశీ లించారు. సందర్శన సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పిపిసీ ఇన్‌చార్జీలకు ముఖ్యంగా క్రింది సూచనలు జారీ చేశారు ప్రమాణాలతో వరి కొనుగోలు(ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే గ్రేడు వరిని కొనుగోలు చేయవల సిందిగా, తక్కువ ప్రమాణాల ధాన్యాన్ని ఏ విధంగానూ స్వీకరించరాదని స్పష్టంగా ఆదేశించారు. కొనుగోలు తరలింపు వేగవం తం రైతులు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తక్షణం బరువులు మాపించి కొనుగోలు చేసి, కొనుగోలు అయిన ధాన్యాన్ని నిర్దిష్ట రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించే చర్యలుతీసుకోవాలని సూచించారు. కొనుగోలు నిలకడగా నిలిచిపోకుండా, వేగంగా పూర్తి కావడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. రోజువారీ ఎంట్రీలుకేంద్రాల వారీగా జరగుతున్న వరి కొనుగోలు వివరా లు, తరలింపు వివరాలు మరియు పేమెంట్ పురోగతిని ప్రతిరోజూతప్పనిసరిగా అప్‌డేట్

చేయాలని, ఏవైనా ఆలస్యం లేదా తప్పిదాలు జరిగితే సంబంధిత ఇన్‌చార్జ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరించారు. నోటీసు బోర్డు మరియు రిజిస్టర్ల సంరక్షణ:ప్రతి పర్చేజ్ సెంటర్‌లో అధికారిక సమాచారం, రోజువారీ కొనుగోలు గణాంకాలు, రేట్లు, రైతుల వివరాలు తదితర అంశాలు నోటీసు బోర్డు పై స్పష్టంగా ప్రదర్శించాలి. అలాగే పర్చేజ్ రిజిస్టర్ మరియు ఫార్మర్ అప్‌డేషన్ రిజిస్టర్లను సక్రమంగా, స్పష్టంగా, ప్రతిరోజూ అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని ఆదేశించారు.

రైతులకు సౌకర్యాలు: పిపిసీల వద్ద తాగునీరు, నీడ, బరువుల కొలత సదుపాయాలు, పారదర్శక తూకం, మరియు ఇతర అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వ్యవస్థనుసమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పారదర్శకత బాధ్యతాయుత వ్యవహారంకొనుగోలు కార్యక్రమంలో పారదర్శకత, సత్వర స్పందన, మరియు రైతులకు సేవాభావంతో వ్యవహరించడం పిపిసీ ఇన్‌చార్జీల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. సందర్శనలో గుర్తించిన చిన్నపాటి లోపాలను తక్షణమే సరిదిద్దాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారు ప్రత్యేకంగా సూచించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ,చివరగా మాట్లాడుతూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం సూచించిన విధంగా పారదర్శకంగా వేగవంతంగా పర్చేజ్ కార్యకలాపాలు సాగాలి. అందరూ బాధ్యతతో సమన్వయంతో పనిచేయాలి" అని పేర్కొన్నారు.

మానుకోట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను

పరిష్కరించాకపోతే నిరంతర పోరాటాలు తప్పవు

నాగయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

మహబూబాబాద్ డిసెంబర్ 3(నినాదం) : మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు తీర్చాలని వినతులు అందజేసిన పట్టించుకునే స్థితిలో మున్సిపల్ అధికారులు లేరని నాగయ్య అన్నారు. పట్టణ కమిటీ సమావేశం సమ్మెట రాజమౌళి అధ్యక్షతన నిర్వహించగ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. నాగయ్య గారు మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో మొత్తం 36,వార్డుల్లో ఉన్న అటువంటి స్థానిక సమస్యల వలయం లో కాలనీలు ఉన్నాయని అన్నారు. జిల్లా కేంద్రం అయిన మనుకోటలో అధికార ప్రజాప్రతినిధులు.అధికారులు అందురు ఇక్కడే ఉన్న సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. మున్సిపాలిటీ విస్తరణ లో భాగంగా విలీనం గ్రామాలు పేరుకే మున్సిపాలిటీ పరిధిలో ఉన్నాయని సమస్యలు అంత కొంత మరింత పెరిగాయని అన్నారు. విలీన గ్రామాలలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల ఉపాధికి ఇబ్బంది పడుతున్నారని వెంటనే విలీన గ్రామాలలో యధాతథంగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు. మున్సిపాలిటీ శివారు కాలనీలలో ప్రజా సమస్యలు మరి అందలా అని చెక్కయని కనీస అవసరాలు అయినా రోడ్డు నీళ్లు కరెంటు ఇంటి నెంబర్లు పారిశుధ్యం వంటి అవసరాలు కూడా ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు అలాగే శివారులలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిసు న్నారని వారికి హక్కు పత్రాలు ఇచ్చి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ సమస్యలు తగినంత త్వరగా పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి, బానోత్ సీతారాం నాయక్, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, హేమ నాయక్, చీపిరి యాకన్న, బానోత్ వెంకన్న, భాగ్యమ్మ, యమగాని వెంకన్న, ఎండి రజాక్, మహేందర్, గౌని వెంకన్న, శ్రీను, లలయ్య, తాజ్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ

అనంతగిరి మండల వ్యాప్తంగా సర్పంచులకు 178 ,వార్డులుకు 516 నామినేషన్లు

కోదాడ/అనంతగిరి (నినాదం): గ్రామపంచాయితీ సాధారణ ఎన్నికలకు సంబంధించి రెండవ విడతలో మండల వ్యాప్తంగా డిసెంబర్ 14న జరగనున్న గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబం ధించి గత మూడు రోజులుగా జరిగిన నామినేషన్ ప్రక్రియ మంగళ వారం ముగిసింది. మండలంలో 20 గ్రామపంచాయి తీలు,178 వార్డులు ఉన్నాయి. 20 గ్రామపంచాయితీలకు177 ,178 వార్డులకు 516 నామినేషన్ లు వచ్చినట్టు ఎంపీడీవో హరి సింగ్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం రాత్రి వరకు ఆరు క్లస్టర్లలో నామినేషన్ కొనసాగింది.

మండలంలోని నామినేషన్ వివరాలు

మొత్తం :20 గ్రామపంచాయితీలు,

178 వార్డులు ..

నమోదైన నామినేషన్ లు: సర్పంచ్ :177, వార్డ్ 516

గ్రామాల వారికి వివరాలు:

త్రిపురవరం క్లస్టర్లో.. త్రిపురవరం (సర్పంచ్ 8 వార్డ్ 31) వాయల సింగారం (సర్పంచ్ 11వార్డ్45) వసంతపురం , (సర్పంచు 8 వార్డు18)

అనంతగిరి క్లస్టర్లో...

అనంతగిరి (సర్పంచ్19 వార్డు 22) కిష్టాపురం(సర్పంచ్ 6 వార్డు17) ,అమీనాబాద్,(సర్పంచ్ 5 వార్డు07)

వెంకట్రాపురం క్లస్టర్లో....

వెంకటాపురం(సర్పంచ్ 11వార్డు 24),పాత గోల్ తండా,(సర్పంచ్ 7 వార్డు 20) ఖానాపురం,(సర్పంచ్ 9 వార్డు 23),అజ్మీర తండా (సర్పంచ్ 2 వార్డు 07), కొత్త గోల్ తండా, (సర్పంచ్ 8 వార్డు 24)

శాంతినగర్ క్లస్టర్లో....

శాంతినగర్,(సర్పంచ్9 వార్డు 49),బొజ్జగూడెం తండా,(సర్పంచ్ 14 వార్డు 29),మొగలాయి కోట, (సర్పంచ్13 వార్డు 25)

గొండ్రియల క్లస్టర్లో....

గోండ్రియాల,(సర్పంచ్ 15 వార్డు 39),కొత్తగూడెం,(సర్పంచ్7 వార్డు16),లక్కవరం (సర్పంచ్ 5 వార్డు28)

పాలవరం క్లస్టర్‌లో...

చనుపల్లి (సర్పంచ్6 వార్డు17),పాలవరం (సర్పంచ్ 9 వార్డు 28),పాలవరం తండా(సర్పంచ్ 5 వార్డు13)

అభివృద్ధిలో అందరం భాగస్వాములం అవుదాం

సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్3 (నినాదం) : అభివృద్ధిలో అందరం భాగస్వాములం అవుదామని సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. గతంలో పనిచేసిన వ్యక్తులు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, దీంతో గ్రామంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచినీళ్ళు తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వివరించారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్నానని, అందరూ తనను ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే నిరంతరం ప్రజల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రాజకీయాలు చేయడం కాదని, అభివృద్ధి చేసి చూపించాలని అప్పుడే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. గ్రామంలో చేసే అభివృద్ధిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, గెలిచిన వెంటనే ఒక్కొక్కటిగా పనులు పూర్తిచేసి ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటానని చెప్పారు. తనకు బ్యాట్ గుర్తు వచ్చిందని, ప్రజలందరూ తనను ఆదరించి ఓటు వేయాలని కోరారు. ఏ వార్డు కెళ్ళిన ప్రజలు తనను ఆదరిస్తున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ బలపరిచిన నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

గత అభివృద్ధినీ చూసి ఆదరించిన ప్రజలకు అండగా నిలబడతా

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (నినాదం) : మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున మేము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఆయా గ్రామాల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పారు. మా పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజల సమస్యల పట్ల స్పందించామని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీయే మాకు అండ అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారని చెప్పారు. ఇదే

ఉత్సాహంతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. ఖిల్లా ఘణపురం మండలం కర్నే తండా గ్రామ పంచాయతీ సర్పంచిగా కొడావత్ శాంతి, కోతులకుంట తండా సర్పంచ్ గా కేతా వత్ చంద్రమ్మ, గోపాల్ పేట మండలం ఆముదాల కుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా మూడవత్ కవిత, లక్ష్మీదేవి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బంగారయ్య లు ఏకగ్రీవంగా మొదటి దశలో ఎన్నికయ్యారని చెప్పారు. గ్రామీణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని మా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేసిన గ్రామాల ప్రజలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి : ఎస్పీ డా శబరీష్

మహబూబాబాద్, డిసెంబర్ 3(నినాదం): గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ జిల్లా పరిధిలో కంబాలపల్లి గ్రామాన్ని సందర్శించి అనంతరం కురవి లో ఏర్పాటు చేసిన గ్రామ సభాలో పాల్గొన్నారు.. గ్రామాలను సందర్శించి భద్రతా చర్యలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, ఆయా గ్రామాలకు సంబంధిత (విలేజ్ పోలీస్ అధికారి)లతో కలిసి గ్రామ వీధుల్లో తిరిగి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు భద్రతా చర్యల పరిశీలన ల్లా ఎస్పీ ముందుగా గ్రామంలోని కీలకచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల స్థితి, కవరేజ్ ఏరియా తదితర విషయాలను వివరంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు ఎన్నికల సమయంలో గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా పెట్టడానికి ఎంతో ఉపయోగకరమని, పనిలో లేని లేదా డ్యామేజ్ అయిన కెమెరాలను వెంటనే మార్చాలని అధికారులు బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో సెన్సిటివ్, హై సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడీలు – అనుమానితులపై ప్రత్యేక నిఘా గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారు రౌడీ షీట్స్ ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే స్థానిక రోడీలు, చరిత్రగల వ్యక్తులు, మద్యం మరియు డబ్బు పంపిణీ చేసే అనుమాని తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. వారిని "ఎన్నికలకు ఆటంకం కల్పించే ఎలాంటి ప్రయత్నాలనూ పోలీసు శాఖ సహించదు" అని ఆయన స్పష్టం చేశారు. గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ ఎస్పీ గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమై, స్వేచ్ఛా, నిష్పాక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి జాగృతి కల్పించారు. వారితో మమేకమై ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, కిరాణా, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం కూడా చట్టపరంగా నేరమని వివరించారు. గ్రామంలో శాంతిని భంగం చేసే ఏవైనా పరిస్థితులు గమ నించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని సూచించారు. ఎన్నికల రోజున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక మొబైల్ పట్రోలింగ్,సీసీ కెమెరాల పర్యవేక్షణ, అదనపు సిబ్బంది నియామకం,24/7 కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు. జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియు తంగా, పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా పోలీసుశాఖ అంకితభావంతో పనిచేస్తుందని ఎస్పీ డా. శబరీష్ ప్రజలకు హామీ ఇచ్చారు.

రామాతీర్థం నామినేషన్ల పరిశీలనను వీక్షించిన ఎన్నికల పరిశీలకులు బాలమయాదేవి

నల్లబెల్లి, డిసెంబర్ 3 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో రామాతీర్థం జరుగుతున్న నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు బాలమయాదేవి, ఐఏఎస్ బుధవారం సమీక్షించారు. నామినేషన్ల పరిశీలన పద్ధతి, నిర్వహణ, రూల్స్ అమలుపై అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముప్పు కృష్ణ ఎంపీడీఓ డాక్టర్ శుభ నివాస్ పరిశీలకులకు వివరాలు అందించారు. నామినేషన్ల పరిశీలన పారదర్శకంగా, నిబంధనలు

పాటిస్తూ కొనసాగాలని పరిశీలకులు అధికారులకు సి సూచించారు. మండలంలోని మొత్తం ఎన్నికల ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల విషయంలో కూడా పరిశీలకులు కొన్ని సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో రామతీర్థం గ్రామపంచాయతీ, ఎన్నికల శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు